శేరిలింగంపల్లి

నమస్తే తెలంగాణ | శనివారం 13 జనవరి 2024
SATURDAY, JANUARY 13, 2024

వైద్యసేవలు సద్వినియోగం చేసుకోవాలి

పేదలకు వైద్యసేవలు అందించేందుకు వైద్యశిబిరాలు ఏర్పాటుచేయడం అభినందనీయమని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శుక్రవారం హోలిస్టిక్ హాస్పిటల్ ఆధ్వర్యంలో సురభీకాలనీలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాజియ, శివ తదితరులు పాల్గొన్నారు.

– శేరిలింగంపల్లి, జనవరి 12

చీరెలు పంపిణీ

బాలాజీనగర్‌లోని కూల్ ఎవరెస్ట్ ఐస్‌క్రీమ్ అధినేత ఎక్కంటి వెంకట్‌రెడ్డి సంక్రాంతి పండుగ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు చీరెలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రామ్‌రెడ్డి, నాగవర్ధన్‌రెడ్డి ఉన్నారు.

– కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 12

సుందరీకరణతో చెరువులకు పూర్వ వైభవం

■ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

రేగులకుంట చెరువు సుందరీకరణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

కొండాపూర్, జనవరి 12 : సుందరీకరణ పనులతో చెరువులకు పూర్వ వైభవం సంతరించుకుంటుందని శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. సేల్స్ ఫోర్స్ ఐటీ సంస్థ సీఎస్‌ఆర్ నిధులు రూ.1.50కోట్లతో చేపట్టిన చందానగర్ డివిజన్ పరిధిలోని రేగులకుంట చెరువు సుందరీకరణ పనులను ఇరిగేషన్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. చెరువుల సుందరీకరణ పనులతో పూర్వ వైభవం సంతరించుకుంటుందన్నారు. అన్యాక్రాంతమవుతున్న చెరువులను సుందరీకరణ పనులతో కాపాడుకోవడంతో పాటు అందంగా రూపుదిద్దుతున్నట్లు తెలిపారు. చెరువు చుట్టూ ఫెన్సింగ్‌తో పాటు వాకింగ్ ట్రాక్, ప్లే ఏరియాలు, పచ్చని చెట్లతో కళకళలాడేలా చేస్తున్నట్లు తెలిపారు. ఇరిగేషన్ అధికారులు డీఈ నళిని, ఏఈ పావని, సేల్స్ ఫోర్స్ సంస్థ ప్రతినిధులు చైతన్య తాళ్లూరి, రాము, బీఆర్‌ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

దేశ ఔన్నత్యాన్ని చాటిన వివేకానందుడు

మియాపూర్, జనవరి 12:దేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు వివేకానందుడని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. యువత సహ ప్రతి ఒక్కరు ఆయన చూపిన మార్గంలో పయనించాలని పిలుపునిచ్చారు. వివేకానంద 161వ జయంతి వేడుకలను వివేకానందనగర్ డివిజన్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానందుడి విగ్రహానికి కార్పొరేటర్లు మాధవరం రోజాదేవి రంగారావు, నార్నె శ్రీనివాస్‌రావులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మందలో ఒకడిగా కాకుండా వందలో ఒకడిగా నిలవాలంటూ ఎన్నో స్ఫూర్తివంతమైన ప్రసంగాలతో యువతలో ఎంతో ఉత్తేజాన్ని నింపిన మహనీయుడని ఆయన మార్గం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి దాయకమన్నారు. భారత ఆధ్యాత్మిక శక్తిని పెంపొందించిన వివేకానందుడి మాట బాట అనుసరణీయమమని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.

చెరువులోకి మురుగు నీరు రాకుండా చర్యలు

చెరువులు మురుగు నీటితో కలుషితం కాకుండా పరిరక్షిస్తామని శుద్ధ జలాలతో ఉండేలా చర్యలు చేపడతామని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. ప్రత్యేక ఛానళ్ల ద్వారా మురుగు నీటిని దారి మళ్లిస్తామన్నారు. హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని భీముని కుంట చెరువు అలుగును కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జలవాయు విహార్, హెచ్‌ఎంటీ శాతవాహన, హెచ్‌ఎంటీ హిల్స్ కాలనీల నుంచి వచ్చే మురుగు నీరు భీముని కుంటలోకి చేరుతుండటంతో కలుషితం అవుతున్నందున యుద్ధ ప్రాతిపదికన పరిశుభ్రత చర్యలు చేపడతామన్నారు. ప్రత్యేక డైవర్షన్ ఛానళ్లను ఏర్పాటు చేసి మురుగునీరు చేరకుండా చూస్తామని, అధికారులు తగు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. చెరువులను సుందరీకరించి ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. అధికారులు విశ్వం, వెంకటేశ్వర్లు, ప్రశాంతి, మహదేవ్, నేతలు పాల్గొన్నారు.

• ఆల్విన్ కాలనీ డివిజన్‌లో నూతనంగా ఏర్పడ్డ పాస్టర్స్ అసోసియేషన్‌ను కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే గాంధీ అభినందించారు. సర్వమతాలకు సమ ప్రాధాన్యతతో ముందుకు సాగుతానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సంఘం నూతన ప్రతినిధులు ఇజ్రాయిల్, రాజు, సురేశ్, దేవరాజు, ఫిలిప్, సునీల్ , శ్యామ్‌జాషువ, గోపి, సత్యరాజు పాల్గొన్నారు.

రంగారెడ్డి కలెక్టర్ శశాంకకు వినతిపత్రం అందజేస్తున్న గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

జీవో 59 దుర్వినియోగంపై కలెక్టర్‌కు వినతి

శేరిలింగంపల్లి, జనవరి 12: జీవో 59ను దుర్వినియోగం చేస్తూ నానక్‌రాంగూడలోని ప్రభుత్వభూమిని కొందరు అక్రమార్కులు అన్యాక్రాంతం చేస్తున్నారని వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంకకు వినతిపత్రం అందజేశారు. నానక్‌రాంగూడ సర్వేనెంబర్ 149లో ప్రభుత్వ రికార్డుల ప్రకారం 82 ఎకరాలు ప్రభుత్వస్థలం ఉందన్నారు. గత ప్రభుత్వ హయంలో పేదలకు లబ్ధిచేకుర్చేందుకు తీసుకువచ్చిన 59 జీవోను దుర్వినియోగం చేస్తూ పల్లపు సురేందర్, మాధవిలతతో పాటు కొందరు అక్రమార్కులు సర్వేనంబర్ 149లోని ప్రభుత్వ స్థలాన్ని అక్రమంగా రెగ్యులరైజ్ చేసుకున్నారన్నారు. విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

కేపీహెచ్‌బీలో అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ

కేపీహెచ్‌బీ కాలనీ వెంకటేశ్వర బస్తీ ఆధ్వర్యంలో గడపగడపకు అయోధ్య రాముడి పూజిత అక్షింతలను పంపిణీ చేస్తున్నారు. కార్యక్రమంలో తెలంగాణ హిందూ సేవా సమితి అధ్యక్షుడు కట్టా నరసింగరావు, సత్తిరాజు, మహేశ్, శంకర్, రఘురామ్, కుమార్‌రెడ్డి, పద్మావతి, వరలక్ష్మి, రమాదేవి, విజయ, కోటేశ్వరి, మంజూష, స్వాతి, గీత, నాగలక్ష్మి, దుర్గా, రేణుక, శాంత, తిరుపతిరావు తదితరులున్నారు.

– కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 12

ముగ్గుల పోటీలు

దుండిగల్,జనవరి12:కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సూరారం డివిజన్ పరిధి, షాపూర్‌నగర్‌లోని ప్రభుత్వజిల్లా పరిషత్ పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం సీఐటీయూ, ఐద్వా, డీవైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు.

పట్టభద్రుల ఓటును నమోదు చేసుకోవాలి

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 12 : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం అర్హులైన పట్టభద్రులంతా ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలని పట్టభద్రుల జేఏసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు గొట్టిముక్కల పాండురంగారావు కోరారు. త్వరలోనే నల్గొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అర్హత కలిగిన వారంతా ఆన్‌లైన్‌లో లేదా సంబంధిత తాసీల్దార్ (ఎమ్మార్వో) కార్యాలయాలలో ఓటుహక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. గతంలో ఓటుహక్కు ఉన్న వారు కూడా తిరిగి ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలని 2020 తర్వాత డిగ్రీ, బీటెక్ పూర్తైన వారు ఓటరు నమోదుకు అర్హులని తెలిపారు. పట్టభద్రులంతా బాధ్యతగా ఫిబ్రవరి 6వ తేదీ లోపు ఓటరు నమోదు కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం

బాలానగర్, జనవరి 12 : ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం అని ఓల్డ్‌బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని ఎల్బీనగర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాలాంజనేయస్వామి ఆలయంలో నిర్వహించిన కార్యక్రమానికి డివిజన్ కార్పొరేటర్ నర్సింహయాదవ్ హాజరయ్యారు. కార్యక్రమంలో హరినాథ్, లలిత, మన్నె ఉదయ్, వాసు, రాంచందర్, వెంకటేశ్, మల్లమ్మ, నిర్మల, స్వామిగౌడ్, చందుయాదవ్, బుర్రి యాదగిరి పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి వేడుకలు

ప్రగతినగర్ సాయి విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో..

పంచశీల పాఠశాలలో సంక్రాంతి సంబురాల్లో విద్యార్థులు

బౌరంపేట్ పల్లవిస్కూల్..

విజేతలతో కార్పొరేటర్ జగన్, కరస్పాండెంట్ శివరాత్రి యాదగిరి

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 12 : బాలాజీనగర్ డివిజన్ ప్రగతినగర్‌లోని శ్రీసాయివిద్యా నికేతన్ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాలలో విద్యార్థులు రంగురంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలను పేర్చి సంబురాలు చేసుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ సత్యనారాయణ ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

• మూసాపేట పంచశీల ఉన్నత పాఠశాలలో సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు రంగుంగుల ముగ్గులు వేశారు. స్వామివివేకానంద జయంతి సందర్భంగా మహనీయుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డి.శ్రీనివాస్‌లు, ప్రధాన ఉపాధ్యాయురాలు అనీత, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

పల్లవిపాఠశాలలో..

దుండిగల్,జనవరి12: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి, బౌరంపేట(బాచుపల్లి)లోని పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్‌లో శుక్రవారం 'సంక్రాంతి వేడుకలు' ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సుశీల్‌కుమార్, ప్రిన్సిపాల్ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

చైతన్యవిద్యానికేతన్‌లో..

జగద్గిరిగుట్ట, జనవరి12: పండుగలతో ఘనచరిత్ర, సాంప్రదాయాలను ముందుతరాలకు అందాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. జగద్గిరిగుట్ట చైతన్యవిద్యానికేతన్ కరస్పాండెంట్ శివరాత్రి యాదగిరి నేతృత్వంలో శుక్రవారం సంక్రాంతి వేడుకలు జరిపారు. కార్పొరేటర్ జగన్, ఎస్ఐ శంకర్ అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.

జేఎన్‌టీయూలో ఈ నెల 30న నేషనల్ కాన్ఫరెన్స్

సిటీబ్యూరో, జనవరి 12(నమస్తే తెలంగాణ):జేఎన్‌టీయూలో ఈనెల 30న జాతీయ స్థాయి కాన్ఫరెన్స్‌ను నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీస్ ఇన్ మెకానికల్ ఇంజినీరింగ్ (ఏటీఎంఈ–2024)పై జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు శుక్రవారం ఆ యూనివర్సిటీ అధికారులు తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా జేఎన్‌టీయూ వీసీ ప్రొఫెసర్ కట్టా నరసింహారెడ్డి హాజరుకానున్నారు. థర్మల్ ఇంజినీరింగ్, మ్యానుఫ్యాక్చరింగ్ ఇంజినీరింగ్, మెటీరియల్స్ ఇంజినీరింగ్, డిజైన్ ఇంజినీరింగ్, ఇండస్ట్రియల్ ఇంజినీరింగ్, ఆటోట్రోనిక్స్ అనే అంశాలపై సదస్సులో చర్చించనున్నామన్నారు. రిజిస్ట్రేషన్ కోసం ఈనెల 25 వరకు గడువు విధించినట్లు, దరఖాస్తులు ఇతర వివరాల కోసం జేఎన్‌టీయూ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని అధికారులు తెలిపారు. రిజిస్ట్రేషన్ ఫీజు వివరాలకొస్తే.. ఫ్యాకల్టీకి రూ.1200, రీసెర్చ్ స్కాలర్లకు రూ.1000, పాల్గొనే విద్యార్థులకు రూ.500 ఫీజును నిర్ణయించినట్లు తెలిపారు.

వాటర్ ఎయిడ్ సంస్థ ఆధ్వర్యంలో హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని సాయినగర్, ఓల్డ్ హఫీజ్‌పేట్ ప్రాంతాల్లో ఇంటింటికి తిరిగి నీటిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాటర్ ఎయిడ్ సంస్థ సిటీ కో ఆర్డినేటర్ హరి ప్రసాద్, వాటర్ ఎయిడ్ సంస్థ సభ్యులు వహీద్, సాయి, చాంద్, గౌసియా, జ్యోతి స్థానిక నాయకులు సంజు, ముజీబ్, జాకీర్, అంగన్వాడీ టీచర్లు, వలంటరీలు, స్థానికులు పాల్గొన్నారు.

– మాదాపూర్, జనవరి 12

జేబులో వంద పెట్టి..

దుండిగల్,జనవరి12: రూ.వంద జేబులో పెట్టి.. ఓ వృద్ధుడి మెడలోని బంగారు గొలుసును కొల్లగొట్టాడు ఓ చోరుడు. ఈ సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకున్నది. సీఐ క్రాంతి తెలిపిన వివరాల ప్రకారం.. గాజులరామారం డివిజన్, హెచ్‌ఏఎల్‌కాలనీ ఫేజ్–2కు చెందిన రిటైర్డ్ ఉద్యోగి సంగారెడ్డి(68) శుక్రవారం సాయంత్రం స్థానిక పార్కులో వాకింగ్ చేస్తున్నాడు. అదే సమయంలో అతడి వద్దకు వచ్చిన ఓ గుర్తుతెలియని యువకుడు బాబాయ్.. బాగున్నావా? ఎన్ని రోజులైంది నిన్ను చూసి.. అందరూ బాగున్నారుగా? అంటూ బురిడీ కొట్టించాడు. కొద్దిసేపటి అనంతరం మళ్లీ కలుద్దామంటూ ఓ రూ.వంద నోటు తీసి సంగారెడ్డి జేబులో పెట్టి కౌగిలించుకున్నాడు. అనంతరం మెయిన్ రోడ్డులోని టీ స్టాల్ వద్ద చాయ్ తాగుదాం రా...! నేను బైక్‌పై వస్తా.. నీవు నడుచుకుంటూ రా! వాకింగ్ చేసినట్లు ఉంటదని చెప్పి అక్కడి నుంచి జారుకున్నాడు. చోరుడు చెప్పింది నిజమని నమ్మిన సంగారెడ్డి టీ స్టాల్ వద్దకు వెళ్లి ఎంతసేపు ఎదురుచూసినా రాకపోవడంతో విసుగు చెంది ఇంటికి తిరుగు పయనమయ్యాడు. వస్తూ... వస్తూ తన మెడలోని 15 గ్రాముల బంగారు గొలుసు చూసుకోగా.. కనిపించకపోవడంతో తనకు మాయమాటలు చెప్పి హగ్ తీసుకున్న యువకుడే కొల్లగొట్టినట్లు గుర్తించాడు. వెంటనే జగద్గిరిగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేయగా.. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లోహ్రి సంబురాలు



మాదాపూర్‌లోని శిల్పకళా వేదికలో శుక్రవారం తెలంగాణ పంజాబీ సభ, మెహిల్ ఇసర్తాజ్‌ల ఆధ్వర్యంలో లోహ్రి సంబురాలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణలోని పంజాబీలు ప్రతి ఏటా లోహ్రి ఉత్సవాలను నిర్వహిస్తారు. ఈ సందర్భంగా పంజాబీ మహిళలు సంతోషంగా పాల్గొని ఆడి, పాడి సందడి చేశారు. తేజ్‌దీప్ కౌర్, రవీందర్ సింగ్ సర్న, ప్రేమ్‌కుమార్ కపూర్, రవిందర్ సింగ్ ఆరురు, హరీష్ సేతి, సిమ్రాన్, సింగర్ సతిందర్ సర్ టాజ్ పాల్గొన్నారు.

– కొండాపూర్, జనవరి 12

ఐటీ ఉద్యోగి ఆత్మహత్య

మాదాపూర్, జనవరి 12: వ్యక్తిగత కారణాలతో ఐటీ ఉద్యోగి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన శుక్రవారం మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై బాలరాజ్ తెలిపిన వివరాల ప్రకారం.. భద్రాద్రి కొత్త గూడెంలోని దమ్ముగూడెంకు చెందిన జగదీశ్ (23) ఉద్యోగ నిమిత్తం మాదాపూర్‌లోని సాయినగర్‌లో స్నేహితులతో కలిసి గదిని అద్దె నివాసం ఉంటూ ఐటీ కంపెనీలో ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ నెల 12వ తేదీన ఉదయం తన గదిలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. తన స్నేహితుడు బాలకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. వ్యక్తిగత కారణాలతోనే ఆత్మహత్య చేసుకొని ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

గుంటూరు కారం
టికెట్లు బ్లాక్‌లో విక్రయం
ముగ్గురు అరెస్టు

శేరిలింగంపల్లి, జనవరి 12 : మహేశ్‌బాబు హీరోగా నటించిన గుంటూరు కారం సినిమా టికెట్లు బ్లాక్‌లో విక్రయిస్తూ ముగ్గురు వ్యక్తులు పోలీసులకు చిక్కారు. గురువారం రాత్రి కొత్తగూడలోని శరత్‌సిటీ మాల్‌లోని ఏఎంబీ సినిమా థియేటర్లకు చెందిన 410 టికెట్లు కలిగిఉండి వాటిని బ్లాక్‌లో అమ్ముతున్న గోకుల్‌ప్లాట్ ప్రాంతానికి చెందిన చైతన్య, యశ్వంత్, ఆదిత్యలను మాదాపూర్ ఎస్వోటీ పోలీసులు పట్టుకున్నారు. ఒక్కో టికెట్ రూ.2500 నుంచి 5 వేల వరకు విక్రయిస్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు అక్కడకు చేరుకున్న ఎస్వోటీ పోలీసులు ముగ్గురు నిందితులను గచ్చిబౌలి పోలీసులకు అప్పగించారు. నిందితులకు సీఆర్‌పీఎస్ 41 కింద నోటీసులు ఇవ్వడం జరిగిందని, టికెట్లు ఎక్కడి నుంచి తీసుకున్నారో విచారించి చర్యలు తీసుకుంటామని గచ్చిబౌలి సీఐ జేమ్స్‌బాబు తెలిపారు.

టీఎస్ ఎంసెట్, ఈసెట్, పీజీసెట్ కన్వీనర్లు
తెలంగాణ వారికే ఇవ్వాలని డిమాండ్

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 12 : తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి నిర్వహించే టీఎస్ ఎంసెట్, ఈసెట్, పీజీసెట్ కన్వీనర్లుగా తెలంగాణ ప్రాంత ప్రొఫెసర్లకే అవకాశం ఇవ్వాలని జేఎన్‌టీయూహెచ్ వర్సిటీ విద్యార్థి జేఏసీ చైర్మన్ బొట్ల భిక్షపతి డిమాండ్ చేశాడు. గతంలో ఎంసెట్, ఈసెట్, పీజీసెట్ కన్వీనర్లుగా రాయలసీమ, ఇతర ప్రాంతాలకు చెందిన ప్రొఫెసర్లకు అవకాశం ఇవ్వడం వల్ల పరీక్షల నిర్వహణలో అవకతవకలు కలిగాయన్నారు. ఈ యేడాది తప్పకుండా తెలంగాణ ప్రొఫెసర్లకే అవకాశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో రంజిత్‌కుమార్, సందీప్, శ్రీనునాయక్, శ్రీనివాస్, ప్రణయ్, విష్ణు, బాలాజీ, వినోద్ తదితరులున్నారు.

వివేకానందుని స్ఫూర్తితో రక్తదాన శిబిరం అభినందనీయం

స్వామివివేకానంద జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే, నేతలు

జగద్గిరిగుట్ట, జనవరి12: స్వామి వివేకానందుడు మనకు చూపిన మార్గం అందరికీ అనుసరణీయమని ఎమ్మెల్యే వివేకానంద అన్నారు. రంగారెడ్డినగర్ డివిజన్ గాంధీనగర్ కమ్యూనిటీహాల్‌లో శుక్రవారం స్వామివివేకానంద యువజనసంఘం అధ్యక్షుడు జల్దాలక్ష్మీనాథ్ నేతృత్వంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు, కార్పొరేటర్ విజయశేఖర్‌గౌడ్‌తో కలసి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామి వివేకానందుని చిత్రపటానికి ఎమ్మెల్యే, అతిథులు పూలమాలవేసి నివాళులర్పించారు. రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి సేవాకార్యక్రమాలతో సాగుతున్న యువజనసంఘం ప్రతినిధులను అభినందించారు. జీడిమెట్ల లయన్స్ క్లబ్, మల్లారెడ్డిహాస్పిటల్ సహకారం తో ఏర్పాటైన ఉచితవైద్యశిబిరంలో కీళ్ల, హార్ట్, డెంటల్, షుగర్ వ్యాధులకు వైద్యులు పరీక్షలు జరిపి మందులు అందజేశారు. శిబిరంలో 125 మంది రక్తదానం చేసినట్టు నిర్వాహకులు తెలిపారు. ఎర్వశంకరయ్య, పీవీరాజన్, భాస్కర్ రెడ్డి, సాయిగౌడ్, తిమ్మయ్య, ఎల్లయ్య అల్లాఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

జగద్గిరిగుట్టలో ఉచితవైద్య శిబిరం..

ప్రభుత్వం అందించే సేవలు ప్రజలందరూ వినియోగించుకోవాలని నేతలు, వైద్యసిబ్బంది కోరారు. మఖ్దూంనగర్‌లో షాపూర్‌నగర్ సబ్ సెంటర్ హెల్త్‌మేళాలో ఉచితవైద్యశిబిరం నిర్వహించారు.ఆరోగ్యపరీక్షలు నిర్వహించి మందులు అందించారు. బీఆర్‌ఎస్ నాయకుడు జైహింద్, సువర్ణ, చంద్రకళ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వివేకానంద్ కృతజ్ఞత యాత్ర

దుండిగల్,జనవరి12: ఇటీవల జరిగిన

కట్టమైసమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

అసెంబ్లీ ఎన్నికల్లో తనకు రికార్డుస్థాయి విజయం కట్టబెట్టిన నియోజకవర్గం ప్రజల రుణం తీర్చుకోలేనిదని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. కృతజ్ఞత యాత్రలో భాగంగా ఆరవరోజు శుక్రవారం ఆయన గాజులరామారం సర్కిల్ సూరారం డివిజన్(129) పరిధిలోని లక్ష్మీనగర్, అయ్యప్పసొసైటీ, సూరారం విలేజ్, విశ్వకర్మకాలనీ తదితర ప్రాంతాల్లో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, పార్టీ శ్రేణులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. అంతకుముందు వారు కట్టమైసమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీశ్ కమిటీ చైర్మన్ మన్నెరాజు ముదిరాజు, డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు భాస్కర్, ప్రధాన కార్యదర్శి సిద్దిక్, ఆయా బస్తీలు, కాలనీలకు చెందిన సంక్షేమసంఘాల నేతలు, బీఆర్‌ఎస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద సేవలు స్ఫూర్తిదాయకం

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 12 : సనాతన ధర్మాన్ని యావత్ ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు స్వామివివేకానంద సేవలు నేటితరం యువతకు స్ఫూర్తిదాయకమని కూకట్‌పల్లి అసెంబ్లీ బీజేపీ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు అన్నారు. స్వామివివేకానంద జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బౌరంపేట్‌లో..

దుండిగల్,జనవరి12: స్వామివివేకానంద జయంతి సందర్భంగా దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి వివేకానందుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నేతలు మురళీయాదవ్, సురేందర్‌రెడ్డి, రాజిరెడ్డి, జీవన్ పాల్గొన్నారు.

వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కాంతారావు

నిజాంపేట్ మేయర్‌కు అభినందనలు

దుండిగల్,జనవరి12: నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు రెండవసారి స్వచ్ఛసర్వేక్షణ్–2023 అవార్డు దక్కడం పట్ల మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి దంపతులను పలువురు పురప్రముఖులు శుక్రవారం హిల్‌కౌంటీలోని మేయర్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. మేయర్ దంపతులను అభినందించిన వారిలో 12వ డివిజన్ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు చంద్రగిరి సతీశ్ ఉన్నారు. అదే విధంగా అయోధ్యనుండి తీసుకువచ్చి శ్రీరామ పూజిత అక్షింతలను శ్రీరామజన్మ భూమి తీర్థక్షేత్ర సభ్యులు మేయర్ దంపతులకు అందజేశారు.

మేయర్ దంపతులను అభినందిస్తున్న పురప్రముఖులు

బ్రాహ్మణులు సేవలు చేయడం అభినందనీయం

జీడిమెట్ల, జనవరి 12: బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో పలు ప్రజా సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని మేడ్చల్ జోన్ ఏసీపీ సామల వెంకట్‌రెడ్డి కొనియాడారు. శుక్రవారం స్వామివివేకానంద జయంతి సందర్భంగా గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో సూరారం కాలనీ లూయిస్ బ్రెయిన్ భవన్‌లో నిర్వహించిన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం, రక్తదాన శిబిరాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సూరారం సీఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐ జే.నారాయణసింగ్, సీఎంఆర్ హాస్పిటల్ పీఆర్‌ఓ దుర్గాప్రసాద్, డా.హుస్సేన్, గణేశ్, కొట్టె రవి, సంఘం ప్రధాన సలహాదారులు సర్వేపల్లి రమేశ్‌కుమార్, గురజాడ రంగారావు, ఉపాధ్యక్షులు గడ్డం రాంబాబు, చక్రధారి శ్రీరామశర్మ, కార్యదర్శులు హరిరాఘవేంద్ర, శ్రీధరచార్యులు, సంజీవరావు, సాయిరాం, సాయి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

హఫీజ్‌పేట్‌లోని సాయి నగర్ కాలనీలో నీటిపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టిన వాటర్ ఎయిడ్ సంస్థ

ఉపాధ్యాయుల సమస్యలపై ఎంఈఓకు వినతి

కుత్బుల్లాపూర్, జనవరి12: కుత్బుల్లాపూర్, బాలానగర్ మండలాల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం తెలంగాణ స్టేట్ యునైటెడ్ టీచర్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖాధికారికి వినతిపత్రాన్ని అందించారు. ఈసమావేశంలో సంఘం ప్రతినిధులు కుత్బుల్లాపూర్ సంఘం మాజీ గౌరవ అధ్యక్షులు, విశ్రాంత ఉపాధ్యాయులు ముక్కర్ల లాలయ్య, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కె.జయసింహారెడ్డి, పి.రమేశ్‌కుమార్, ఎం.రాకేశ్, జి.వందన, జి.ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ పర్యటన

మియాపూర్, జనవరి 12 : మియాపూర్ డివిజన్ పరిధిలోని డాక్టర్ రెడ్డీస్ కాలనీలో అధికారులతో కలిసి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ శుక్రవారం పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతతో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ శ్రీకాంతిని, పార్టీ శ్రేణులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

It is hereby informed to all the general public that my client **SRI SARE VENKATA SUBBAIAH**, S/o. Sare Nadipi Subbaiah is the absolute owner and possessor of House bearing No. 2-52/88/6/A on Plot No. 6/A, ad-measuring 205 sq.yds or 171.38 sq.mts in Sy.Nos. 88/A & 88/AA, situated at Indira Nagar, Gachibowli Village, Serilingampally Mandal, Ranga Reddy District bounded on North: 40 Feet Wide Road, South: GPRA Quarters, East: Neighbour's House and West: Basweshwar High School on H.No. 2- 52/88/7 having acquired the same by way of purchase under a Registered Sale Deed Dated: 22.09.2017 bearing No. 10868/2017 from Sripathi Pandu Chari for consideration. Originally Kavali Narsaiah and two others being the absolute owners Open Plot No. 6/A had alienated the same to D.Anjaneyulu under a Notarized Agreement of Sale, Dated: 12.03.2008 for consideration. After such purchase of open plot the said D.Anjaneyulu had constructed a residential house over it which was assessed by the Municipal Authorities while assigning H.No. 2-52/88/6/A. There after the said D.Anjaneyulu inturn had alienated the same to Dargupally Satyanarayana under a Registered Sale Deed Dated: 09.10.2014 bearing No. 11873/2014, who inturn had alienated the same in favour of Sripathi Pandu Chari who is vendor of my client under a Registered Sale Deed Dated: 14.07.2016 bearing No. 8816/2016.

Whereas my client intending to mortgage the property with the financial institutions, but the financial institutions objected the link document i.e., Notarized Agreement of Sale, Dated: 12.03.2008 and sought for objections if any from the general public. Therefore, if any person or persons having any Claim or Right or Interest or Whatsoever with regard to Schedule Property, they may put forth their objections with valid documentary evidence within Seven Days from the date of this publication, failing which my client will proceed further in the matter. Any objections received consequent to scheduled time herein above will not be entertained.

Hence, this Public Notice

Sd/- P.ACHUTHAM REDDY, G.RAJENDER REDDY, N.ADITHYA VARDHAN REDDY
Advocate
H.No. 1-8-732/16, 1st Floor, Bhagyanagar Jr.College Building, Vegetable Market Road, Nallakunta, Hyderabad. Phone:9848896888